# 'విద్యతో పాటు కళనూ ఆదరించాలి'

కల్చరల్ కంట్రిబ్యూటర్

విశాఖపట్నం, జూన్ 3: అన్నిసెల్లకు ప్రోత్సాహమిస్తున్న తల్లిదండ్రులు లలితకళల పట్ల కూడా పిల్లల్ని ఆసక్తి కనబరచేలా తయారుచేయాలని ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ జె.ఎం.నాయుడు సూచించారు. స్థానిక కళాభారతిలో ఆదివారం కూచిపూడి కళాక్షేత్రం వారు ఏర్పాటు చేసిన కుమారి నీలిమ నృత్య ప్రదర్శన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తల్లిదండ్రులు పోటీ ప్రపంచంలో చదువుకు ఎంత ప్రాముఖ్యత ఇస్తున్నారో కనీసం అందులో కొంతైనా లలితకళలకు ప్రాముఖ్యం ఇస్తే సాంప్రదాయ కళలు బతికిబట్టకడతాయని చెప్పారు. ధనమెంత ఉన్నా మనస్సును ఆహ్లాదపరిచే కళారాధన కొంతైనా మనిషికి అవసరం అని చెప్పారు. అనంతరం కుమారి నీలిమకు ప్రఖ్యాత కూచిపూడి నృత్యకారులు వెంపటి చినసత్యం 'నాట్య విశారద' బిరుదును ప్రదానం చేశారు. నర్తకి బిందు మాధవి పేర స్వర్ణపతకం కూడా అందించారు. దుశ్శాలువతో సన్మానించి ప్రశంసాపత్రం ఆమెకు ఇచ్చారు. అనంతరం ఆమె చేసిన నృత్యం అందర్నీ అలరించింది.



కుమారి నీలిమ నృత్యప్రదర్శన